క్లుప్తంగా

టీకాల కార్యక్రమం పరిశీలన



టీకాల కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న బృందం

సదుం: మండలంలోని చెరుకువారిపల్లె పీహెచ్‌సీ పరిధిలో టీకాల కార్యక్రమాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెందిన బృందం పరిశీలించినట్టు మెడికలాఫీసర్ గిరీషా బుధవారం తెలిపారు. బృందానికి చెందిన డాక్టర్ మోనికా థామస్ టీకాల కార్యక్రమంపై లబ్ధిదారులను ఆరా తీశారని, అలాగే టీకాలను భద్రపరచే విధానాన్ని పరిశీలించారని ఆమె చెప్పారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది రవికుమార్, హెల్త్ సూపర్‌వైజర్లు జానకి, నీలకంఠ, నాగరత్న, రుక్మిణి, మనీషా, సుజాత పాల్గొన్నారు.

కందూరులో 'పోలీసుల పల్లెనిద్ర'



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్‌ఐ

సోమల: అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చర్యలు తప్పవని ఎస్‌ఐ వెంకట నరసింహులు హెచ్చరించారు. సోమవారం రాత్రి కందూరులో పోలీసులు పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులకు పలు అంశాలపై ఎస్‌ఐ అవగాహన కల్పించారు. ఎక్కడైనా అనుమానాస్పదంగా ఎవరైనా సంచరిస్తున్న పక్షంలో తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ మసూద్ పాల్గొన్నారు

ఉద్యోగ విరమణ సన్మానం



సురేంద్రనాథ్‌రెడ్డిని సన్మానిస్తున్న టీచర్లు

సదుమ: మండలంలోని తుమ్మగుంట ప్రభుత్వ పాఠశాలలో 1998 ఎంటీఎస్ టీచర్ సురేంద్రనాథ్‌రెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. అయనను సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఎంఈఓ శ్రీరాములు ఆయన సేవలను కొనియాడారు. హెచ్‌ఎం రామిరెడ్డి, ఎస్టీయూ నాయకుడు మోహన్‌రెడ్డి, నరేష్, కృష్ణమూర్తి, కిశోర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఐగా శివకుమార్

రామకుప్పం: రామకుప్పం సబ్ ఇన్‌స్పెక్టర్‌గా శివ కుమార్ నియమితులయ్యారు. కుప్పం నుంచి ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు.

ఆర్థిక సాయం



ఆర్థికసాయం అందజేస్తున్న పార్టీ నాయకులు

రామకుప్పం: మండలంలోని మణీంద్రం పంచాయతీ అత్తికుప్పం గ్రామానికి చెందిన రాజప్ప(55) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఇది తెలుసుకున్న చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ స్థానిక వైఎస్సార్ సీపీ సీనియర్ నేత చంద్రమోహన్ రెడ్డి ద్వారా మృతుని కుటుంబానికి రూ.10 వేలను అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నేతలు వై.సుబ్బారెడ్డి, శివప్రకాష్, కుమార్, చంద్రగౌడు పాల్గొన్నారు.

ఘనంగా ఆయుధ పూజ



ఆయుధ పూజలో అధికారులు, సిబ్బంది

చౌడేపల్లె: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం దసరా ఆయుధ పూజలు చేశారు. ఎంపీడీఓ సుధాకర్, జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు, ఎంపీపీ రామ్మూర్తి కలిసి వేదపండితులు ఆనందాచార్యుల ఆధ్వర్యంలో ఈ పూజలు చేయించారు.

ప్లాస్టిక్ వాడకంపై జరిమానా

పలమనేరు: పట్టణంలోని పానిపూరీ దుకాణాల్లో థర్మాకోల్ కప్పులు, టిఫిన్ సెంటర్లలో ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తున్నారనే సమాచారంతో మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ ఆదేశాల మేరకు స్థానిక వార్డు సచివాలయాల శానిటరీ సెక్రటరీలో మంగళవారం దాడులు చేశారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వాడుతున్న ఆరు దుకాణాలకు రూ.3వేల జరిమానా విధించారు. మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

డిప్యూటీ కలెక్టర్‌గా ఉద్యోగోన్నతి



మురళి

చిత్తూరు కలెక్టరేట్ : రామకుప్పం తహసీల్దార్ మురళికి డిప్యూటీ కలెక్టర్‌గా ఉద్యోగోన్నతి లభించింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్ జీవో 510 జారీచేశారు. 2023–24 ప్యానల్ సంవత్సరానికి గాను ఉద్యోగోన్నతి కల్పించినట్లు జీవోలో పేర్కొన్నారు. త్వరలో పోస్టింగ్ ఇవ్వనున్నారు.

జగనన్నతోనే సమ న్యాయపాలన

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే వెంకటేగౌడ



సంక్షేమ బావుటా బుక్‌లెట్లను లబ్ధిదారులకు ఇస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

వి.కోట: దేశానికే ఆదర్శవంతమైన పథకాలను అమలు చేస్తూ అన్ని సామాజిక వర్గాలకూ సమన్యాయ పాలన అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. మంగళవారం మండలంలోని జవునపల్లెలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఎమ్మెల్యేతో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ఆయా కుటుంబాలు పొందిన సంక్షేమ పథకాల లబ్ధిని బుక్‌లెట్లతో వివరించారు. సమస్యలపై ఆరా తీశారు. ప్రజా సమస్యలను తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కరించడానికే గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు. ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారులు పరిష్కరించాలని ఆదేశించారు.

చంద్రబాబు పాలనలో అంతా దోపిడీమయం

చంద్రబాబునాయుడు పాలన అంతా దోపిడీయేనని, ప్రజాప్రతినిధులు, నాయకులు జేబులు నింపుకోవడం తప్పితే ప్రజలకు చేసిందేమీ లేదని ఎమ్మెల్యే విమర్శించారు. అడ్డగోలుగా దోచుకున్నారు కాబట్టే ఇప్పుడు రిమాండ్ ఖైదీగా బాబు ఉంటున్నారని పేర్కొన్నారు. జగనన్న పార్టీలకతీతంగా సంక్షేమ పథకాల ఫలాలను నేరుగా అర్హుల ఖాతాల్లో జమ చేయడమే కాకుండా ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు అందిస్తుండడంతో ప్రజలు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన అగత్యం తప్పిందన్నారు.

సచివాలయ, వలంటీర్ల వ్యవస్థలతో మేలు

సచివాలయ, వలంటీర్ల వ్యవస్థలతో ఎంతో మేలు కలుగుతోందని, అర్హులందరికీ పథకాల ఫలాలు అందుతున్నాయని జెడ్పీ చైర్మన్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలను సచివాలయ అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. అధికారులెవరైనా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తున్నట్టు ప్రజలు గుర్తిసే తన దృష్టికి తేవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ యువరాజు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌ఏ గౌస్, పీఎన్ నాగరాజు, ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ డాక్టర్ తమీమ్, పీఏసీఎస్ చైర్మన్లు శ్రీరాములురెడ్డి, గోపిరెడ్డి, ఎంపీటీసీ శివరంజని, సర్పంచ్ భారతమ్మ , మండల మహిళాధ్యక్షురాలు శశికళ, రెస్కో డైరెక్టర్ భూపతి, వైఎస్సార్ సీపీ పంచాయతీ కన్వీనర్ హయత్‌బాషా, నాయకులు సురేంద్రగౌడ్, హరినాథ్, రాము, ఏఎంసీ డైరెక్టర్లు మణి, నారాయణరెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పంచాయితీ సర్పంచులు పాల్గొన్నారు.

పౌర హక్కులపై అవగాహన



పలమనేరు: మాట్లాడుతున్న తహసీల్దార్ కుప్పస్వామి

సోమల: మండలంలోని ఇరికిపెంట పంచాయతీ పార్వతీనగర్ ఎస్సీ కాలనీలో మంగళవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఈశ్వరయ్య అన్నారు. హక్కులపై అవగాహన కల్పించారు. వైస్ ఎంపీపీ ప్రభాకర, ఏఎంసీ మాజీ చైర్మన్ నాగేశ్వరరావు, డీటీ రామ్మూర్తి, సర్పంచ్ రెడ్డెప్ప, సెక్రటరీ మేనక పాల్గొన్నారు.

గజ్జలవారిపల్లెలో..

పలమనేరు: మండలంలోని గజ్జలవారిపల్లెలో సర్పంచ్ విశ్వనాథ రెడ్డి అధ్యక్షతన పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. గ్రామంలో మంచినీటి సమస్య, ఇళ్లస్థలాలు తదితర సమస్యలను మండల ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సంబంధిత అధికారులు వీటిని పరిష్కరించాలని సర్పంచ్ కోరారు. రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులు, వాటి పరిరక్షణ గురించి తహసీల్దార్ కుప్పుస్వామి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ గిరిధర్, ఎస్‌ఐ సహదేవి, వ్యవసాయాధికారిణి సంధ్య, ఎంఈఓ బాలసుబ్రమణ్యం, ట్రాన్స్‌కో ఏఈ అర్జున, కేవీపీఎస్ నాయకులు, మానిటరింగ్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



సోమల : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ఈశ్వరయ్య

శ్మశాన వాటికలకు భూములు కేటాయించరూ!



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న దళిత సంఘాల నేతలు

రామకుప్పం: మండలంలో దళితుల శ్మశాన వాటికలకు భూములను కేటాయించాలని ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు రెవెన్యూ అధికారులను కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం ఎంపీపీ సుబ్రమణ్యం అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సమావేశం నిర్వహించారు. పలు సమస్యలను కమిటీ సభ్యులు సమావేశంలో ప్రస్తావించారు. మిట్టపల్లెలో దళితుల శ్మశాన వాటికకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని దళిత నాయకుడు నవీన్ కోరారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల స్థలాలు, హాస్టల్ భూములు ఆక్రమణల పాలవుకుండా పరిరక్షించాలని రెవెన్యూ అధికారులు దళిత నేత బుర్రా సతీష్ అధికారులను కోరాడు. గంజాయి అక్రమ రవాణాను అడ్డుకోవాలని ఎమ్మార్పీఎస్ నేత వెంకటేశు కుప్పం రూరల్ సీఐ ఈశ్వర్‌రెడ్డికి ఫిర్యాదు చేశాడు. దీనిపై సీఐ స్పందించారు. స్పెషల్ టీం ఏర్పాటుచేసి గంజాయి రవాణాను అడ్డుకుంటామన్నారు. అలాగే గంజాయి అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో తహసీల్దార్ మురళి, ఎంపీడీఓ శివశంకర్, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్, సర్పంచ్ విజలాపురం బాబురెడ్డి, చంద్రారెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ ఉచితంగా కొళాయి కనెక్షన్



మాట్లాడుతున్న ఎంపీడీఓ రాజేంద్ర

రొంపిచెర్ల: మండలంలో ప్రతి ఇంటికీ తాగునీటిని కొళాయిల ద్వారా ఇస్తున్నామని ఎంపీడీఓ రాజేంద్ర అన్నారు. మంగళవారం బొమ్మయ్యగారిపల్లె గ్రామ సచివాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. పంచాయతీలో 537 తాగునీటి కొళాయి కనెక్షన్లు ఇచ్చినట్టు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇంటింటికీ తాగునీటి కొళాయి కనెక్షన్లు ఇవ్వాలనే లక్ష్యంతో హర్ ఘర్ జల్ ఉత్సవ్ పథకాన్ని అమలు చేస్తోందని, దీనిలో భాగంగా ప్రతి ఇంటికీ ఉచితంగా కొళాయి కనెక్షన్లు ఇస్తామన్నారు. దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి హరిబాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వేణు, వీఆర్వో మహేష్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



ల్యాబ్‌లను పరిశీలిస్తున్నస్టేట్ టాస్క్‌ఫోర్స్ బృందం

హైస్కూల్లో ల్యాబ్‌ల తనిఖీ

పలమనేరు: పట్టణంలోని ప్రభుత్వ బాలికల హైస్కూల్ ల్యాబ్‌లను స్టేట్ టాస్క్ ఫోర్స్ బృందం సభ్యులు బాల చైతన్య, మోహన్‌సింగ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బడిలోని ల్యాబ్‌లు బాగున్నాయని, ముఖ్యంగా సైన్సు రికార్డులను బాగా నిర్వహిస్తున్నారని కితాబిచ్చారు. అనంతరం సమావేశం ఏర్పాటు చేసి టీచర్లతో మాట్లాడారు. హెచ్‌ఎం షంషీర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీలో రూ. 22వేల జరిమానా



సోషల్ ఆడిట్ సిబ్బంది చెబుతున్న విషయాలను పరిశీలిస్తున్న పీడీ గంగాభవాని

గంగవరం: మండలంలోని ఎన్‌ఆర్‌ఈజీఎస్ కార్యాలయం వద్ద మంగళవారం నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజా వేదికలో పలువురు సిబ్బందికి డ్వామా పీడీ గంగాభవాని జరిమానా విధించారు. ఉపాధి హామీ, పంచాయతీరాజ్, అటవీ, హౌసింగ్ తదితర శాఖలకు సంబంధించి 2022 ఏప్రిల్ నుంచి 2023 మార్చి వరకు మొత్తం 1590 పనులకు గానూ రూ. 6.84 కోట్లు వ్యయం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో చేసిన పనులపై సామాజిక తనిఖీ బృందం పరిశీలించింది. తనిఖీలో గుర్తించిన విషయాలపై చర్చించేందుకు మంగళవారం ప్రజావేదిక కార్యక్రమాన్ని డ్వామా పీడీ గంగాభవాని, అంబుడ్స్ పర్సన్ పద్మజ, డీపీఓ భాగ్యలక్ష్మి, ఏపీడి నీలిమ, ఎంపీపీ వెంకటరమణ, జెడ్పీటీసీ పార్వతి ఆధ్వర్యంలో నిర్వహించారు. కొన్ని గ్రామాల్లో అక్కడక్కడా మామిడి మరికొన్ని ఇతర చెట్లు దెబ్బతిన్నాయని, వాటి స్థానంలో కొత్తవాటిని నాటించని కారణంగా సిబ్బందికి రూ. 22వేలు జరిమానా విధించారు. జెడ్పీటీసీ సభ్యురాలు మాట్లాడుతూ, ఉపాధి హామీ వల్ల గ్రామీణ ప్రజలకు లభించే జీవనోపాధితో తమ ఆర్థిక అభ్యున్నతిని మెరుగు పరచుకోవాలన్నారు. అలాగే చిన్న, సన్నకారు రైతుల పొలాల్లో పలు రకాల పండ్ల తోటల పెంపకం, భూమి చదును పనులు లాంటి ఎన్నో పనులకు అవకాశం ఉందని, రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధి పనుల్లో ఎలాంటి పొరబాట్లకు తావు లేకుండా నిజాయితీగా పనిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మధుసూదన్‌రెడ్డి, ఎస్‌ఆర్‌పి రాజు, ఏపడో మురగేష్, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

దాసేగౌనూరులో 'జగనన్న ఆరోగ్య సురక్ష'



వైద్య శిబిరంలో మాట్లాడుతున్న మురుగేష్

కుప్పంరూరల్: ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని కుప్పం మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ హెచ్‌ఎం. మురుగేష్ అన్నారు. మంగళవారం మండలంలోని దాసేగౌనూరులో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మురుగేష్ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. అనంతరం వైద్యులు తమ సిబ్బందితో రోగులను పరీక్షించారు. ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కన్నమ్మ, నాయకులు మురుగేష్, తిమ్మోజీగౌడు, మురళి, నగేష్, బాబు, జీవి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ వర్సిటీ ఫుట్‌బాల్ జట్టు ఎంపిక



ఫుట్‌బాల్ జట్టు సెలెక్షన్స్‌కు హాజరైన క్రీడాకారులు

కుప్పం: జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం (జేఎన్‌టీయూ) అనంతపురం అనుబంధ కళాశాల ఫుట్‌బాల్ జట్టు ఎంపిక మంగళవారం కేఈజీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు.వారిలో ప్రతిభ ఆధారంగా 16 మందిని జట్టుకు ఎంపిక చేశారు. వీరిలో కుప్పం ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ముగ్గురు ఉన్నట్టు జేఎన్‌టీయూ వర్సిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ జోజి రెడ్డి చెప్పారు. ఎంపికైన జట్టుకు 2నెలల పాటు శిక్షణా శిబిరం నిర్వహిస్తామని, ఆ తర్వాత పోటీలకు జట్టు వెళ్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీఎన్ విద్యాసంస్థల చైర్మన్ బీసీ నాగరాజ్, జేఎన్‌టీయూ పరిధిలోని వివిధ జిల్లాల నుంచి 90 మంది వరకూ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం

పలమనేరు: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ 104వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఆ సంఘ నాయకులు మంగళవారం నిర్వహించారు. జెండా ఆవిష్కరించారు. సంఘటిత, అసంఘటిత రంగాల్లో కార్మికుల పక్షాన నిలబడి పోరాటాలు చేసిన ఘనత ఏఐటీయూసీకే ఉందని పేర్కొన్నారు.ముఖ్య అతిథిగా సీపీఐ సీనియర్ నాయకులు చెన్నకేశవులు, నాయకులు సుబ్రమణ్యం, గురప్ప, మంజునాథ్ బాబు, గురప్ప, రామూర్తి, నాగమ్మ, సోము తదితరులు పాల్గొన్నారు.

సోమల: ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, విద్యార్థులు



కల్లూరులో జాతీయ సమైక్యత ర్యాలీ



పలమనేరు : డిగ్రీ కళాశాల వద్ద ర్యాలీ



రొంపిచెర్ల: చిచ్చిలివారిపల్లెలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీపీ, విద్యార్థులు, టీచర్లు



సమైక్య భారత నిర్మాత వల్లభాయ్ పటేల్

పుంగనూరు: ఆధునిక భారత రూపశిల్పి, 562 పైచిలుకు సంస్థానాలను భారత్‌లో విలీనం చేసిన సమైక్య భారత నిర్మాత సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి కీర్తించారు. భారతదేశ ఉక్కుమనిషిగా పేరొందిన ఆయన్ను అందరూ ఆయన అడుగు జాడల్లో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మంగళవారం పుంగనూరులో బోయకొండ చైర్మన్ నాగరాజారెడ్డి, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్‌తో కలసి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ప్రతిజ్ఞ చేశారు. అలాగే రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమిలో డైరెక్టర్ చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నారాయణ, ఐకేపీ ఏపీఎం రవి, డిప్యూటీ తహసీల్దార్ హరికృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు జయరామిరెడ్డి, రామచంద్రారెడ్డి, దేశిదొడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రభాకర్ నాయక్, రమణ తదితరులు పాల్గొన్నారు.

చౌడేపల్లెలో..

చౌడేపల్లె: స్థానిక ఉన్నత పాఠశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. చౌడేపల్లెలో ర్యాలీ నిర్వహించారు. పటేల్ దేశానికి చేసిన సేవలను కీర్తించారు. జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు, ఎంపీపీ రామ్మూర్తి, వైస్ ఎంపీపీ సుధాకర్‌రెడ్డి, ఎంపీడీఓ సుధాకర్, తహసీల్దార్ మాధవరాజు, ఎంఈఓ కేశవరెడ్డి, ఎంపీటీసీ శ్రీరాములు, పంచాయతీ ఈఓ సుధాకర్ రావు, హెచ్‌ఎం నాగరాజారెడ్డి, ఉపాధ్యాయులు మురళి, దేవదానం, ఈశ్వర్, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సోమలలో..

సోమల: స్థానిక ఎస్‌కేవీఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి అధికారులు మండల పరిషత్ కార్యాలయం నుంచి బస్టాండు వరకు ర్యాలీ చేశారు. దేశ ఐక్యత, సమగ్రత, భద్రతకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఎంపీడీఓ నాగరాజ, తహసీల్దార్ శ్యాంప్రసాద్ రెడ్డి, ఏపీఎం శివయ్య, వైస్ ఎంపీపీ ప్రభాకర, ప్రిన్సిపల్ గంగాధరం నాయుడు, పంచాయతీ కార్యదర్శులు సుధాకర్ కుమార్, దివ్యభారతి పాల్గొన్నారు.

కల్లూరులో..

పులిచెర్ల(కల్లూరు): ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ జయంతి పురస్కరించుకుని జాతి సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో మానవహారం, ర్యాలీలు నిర్వహించారు. ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛాంధ్ర డైరెక్టర్ ఎస్ఎస్ రెడ్డిప్రకాష్, సర్పంచులు షకూర్, రాణెమ్మ, ప్రతాప్‌రెడ్డి, హెచ్‌ఎం శ్రీవాణి, రఫీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: మండలంలోని గ్రామ సచివాలయాలు, పాఠశాలల్లో జాతీయ ఐక్యతా దినోత్సవ ర్యాలీ చేశారు. అనఅంతరం ప్రతిజ్ఞ చేశారు. ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, సర్పంచ్ ఇబ్రహీంఖాన్, పంచాయతీ కార్యదర్శులు నాగరాజ, రవిచంద్రబాబు, హరిబాబు, శివ గణేష్, శివకుమార్, వీఆర్వోలు సురేంద్ర, శ్రీనివాసులు, మహేష్, పల్లవి, ప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పలమనేరులో..

పలమనేరు: స్థానిక మున్సిపల్ కార్యాలయం, వార్డు సచివాయాలు, స్కూళ్లలో జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కీర్తించారు. అనంతరం జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞ చేశారు. అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, ఎన్‌సీసీ క్యాడెట్లు జాతీయ సమైక్యతా ర్యాలీ నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ విజయశేఖరం మాట్లాడారు. వల్లభాయ్ పటేల్ భారతదేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆయన అమలు చేసిన సంస్కరణలు దేశానికి బాటలుగా మారాయన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, వార్డు అడ్మిన్లు, టీచర్లు, అధ్యాపకులు వెంకటేష్‌బాబు, రవీంద్రనాథ్ రెడ్డి, నాగరత్నం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లెలో..

బైరెడ్డిపల్లె: జాతీయ ఐక్యతా దినోత్సవం, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకుని మండలంలోని మూలతిమ్మేపల్లె ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంఈఓ సాయిలీల మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచి క్రమ శిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ప్రతి ఒక్కరూ వల్లభాయ్ పటేల్ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

రామకుప్పంలో..

రామకుప్పం: స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ హోం మంత్రి సర్దార్ వల్లాభాయ్ పటేల్ జయంతిని మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించారు. జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మురళి, కుప్పం రూరల్ సీఐ ఈశ్వర్ రెడ్డి, ఎంపీడీఓ శివశంకర్, ఈఓపీఆర్డీ రాధాకృష్ణ, ఎంపీపీ సుబ్రమణ్యం, మండల వైఎస్సార్ కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, నేతలు పాల్గొన్నారు.



బైరెడ్డిపల్లె : మూలతిమ్మేపల్లె పాఠశాలలో..



పుంగనూరు: రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమిలో..









పుంగనూరు: పటేల్ చిత్రపటానికి నివాళులర్పించి ప్రతిజ్ఞ చేస్తున్న భాస్కర్‌రెడ్డి , నాగరాజారెడ్డి, పలమనేరు: ప్రతిజ్ఞ చేస్తున్న మున్సిపల్ ఉద్యోగులు, రామకుప్పం: ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, చౌడేపల్లె: ర్యాలీ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు